




# సూర్య అన్నమయ్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం | 27 ఏప్రిల్ 2025

పేజీలు 8








# పాలిష్ పాలిటిక్స్

2లో

◆ పార్టీలో పని చేయాల్సిన అవసరమే లేదు,,,

◆ భజన కొడితే చాలు బాధ్యతలు,,,

◆ కష్టపడ్డ కార్యకర్తలకు కన్నీళ్లు,,,




-అంతా మా ఇష్టం అంటున్న నాయకులు,,,

-పార్టీ పదవుల్లోనూ అసలైన వారికి మొండిచేయి,,,

## తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న తెలుగు తమ్ముళ్లు

ఏళ్ల తరబడి నుండి పార్టీని నమ్ముకుని, పార్టీ కోసమే పని చేస్తూ, అనేక కేసులతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ పార్టీ అధికారంలోకి వస్తే మా కష్టాలు తొలగిపోతాయనుకున్న చాలామంది తెలుగు తమ్ముళ్లకు ప్రస్తుతం చోటుచేసుకుంటున్న కొన్ని సంఘటనలు చూస్తే కష్టపడడం కంటే కాకా పడితేనే పని జరుగుతుందని, పార్టీ కోసం పోరాడి బాధపడడం కంటే, భజన చేసి బాగా లాభపడవచ్చని పలువురు తెలుగు తమ్ముళ్లు బహిరంగ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే పదవి కావాలంటే పాలిష్ పాలిటిక్స్ చేయాల్సిందేనని, అది తప్ప ఇంకా ఏమి చేసినా సామాన్య కార్యకర్తకు న్యాయం జరగదని తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# ఉగ్రవాదులను ఉరి తీయాలి

-కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు,,,

-రాజంపేటలో ముస్లింల కొవ్వొత్తుల ర్యాలీ

రాజంపేట ,మేజర్ న్యూస్:

జమ్మూకాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడిని నిరసిస్తూ రాజంపేట పట్టణంలోని ఆర్&బి బంగ్లా వద్ద నున్న అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ ముస్లింలు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించి, మిగతా 2లో

# ములకలచెరువులో విషాదం

- నీట మునిగి నలుగురు మృతి...

ధైర్య సాహసాలతో నీటిలోదిగి ఎస్సై నరసింహుడు, స్థానికులు మృతదేహాలు వెలికితీత..

- శోకసంద్రంలో కుటుంబ సభ్యులు...





వివరాలు 2లో





## ఉగ్రవాదులను ఉరి తీయాలి

**(మొదటి పేజీ తరువాయి)**మృతులకు సంతాపం తెలుపుతూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగింది,రాజకీయపార్టీలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో 28మంది పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులను తక్షణం గుర్తించి బహిరంగంగా ఉరిశిక్షను అమలుపరచాలని కేంద్రప్రభుత్వాన్ని కోరారు,అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా ఉగ్రవాదులను ఉక్కుపాదంతో అణిచివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లింలు పాల్గొన్నారు.

## 40 కుటుంబాల గిరిజనులు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐలో చేరిక



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** ఈరోజు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) పుల్లంపేట మండల అధ్యక్షులు, వెంకటరమణ, మండల కార్యదర్శి కృష్ణవేణి ఆధ్వర్యంలో కరింపాక రాశి పల్లి గిరిజనలు 40 కుటుంబాలు వారు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండుగోల మణి చేతల మీదుగా తీసుకొని సిపిఐ పార్టీలో చేరడం జరిగినది, ఈ సందర్భంగా పండు గోల మణి మాట్లాడుతూ మన రాష్ట్రంలో లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న ఇంతవరకు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి చేసింది ఏమీ లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు , మండలంలో ఉన్న దళిత, గిరిజనులకు చెందవలసిన ప్రభుత్వ బంజర భూములు వందలాది ఎకరాలు అన్యాక్రాంతమై అగ్రకులాల వారి కనుసైకిల్లో ఉన్నాయని, ఆక్రమణకు గురి అయిన ప్రభుత్వ బంజరు భూములు నిరుపేదలకు దక్కాలంటే నిరుపేదలంతా దండుగా కలిసి ఎర్రజెండా చేతపట్టి రెవెన్యూ కార్యాలయం ఎదుట పోరాటాలకు సిద్ధం కావాలన్నారు, మే నెల మూడవ తేదీ నుండి రైల్వేకోడూరు నియోజకవర్గంలో వందలాదిమంది భూమిలేని నిరుపేద బడుగు బలహీన వర్గాలతో కలిసి భూ పోరాటాలకు కంకణం కడుతున్నామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మండల కార్యదర్శి మల్లిక వెంకట్ రమణ, పుల్లంపేట మండలం గౌరవాధ్యక్షులు లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు సుబ్బనరసమ్మ, కళావతి, నరసమ్మ, ఈశ్వరయ్య, గంగాధర్, చంద్ర, మధు, హరికృష్ణ, శివ, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ నిర్ణయమే శిరోధార్యం

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట మండల పరిధిలోని కొత్త మాధవరం లో గల నామాల వెంకటయ్య టిడిపి కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నేతల ఆత్మీయ సమావేశము శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల పార్టీ ఉపాధ్యక్షులు మౌలాలి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గానికి అధిష్టానం ఒక ఇన్చార్జి నియమించకపోవడంతో టిడిపి నేతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉన్నారని అన్నారు. రాజంపేట నియోజకవర్గ వాసులు తీవ్ర గందరగోళంలో ఉన్నారని తెలిపారు. అధికారులు కూడా రాజంపేట నియోజకవర్గానికి ఇన్చార్జి లేకపోవడంతో ఎవరి పని చేయాలో తికమక పడుతున్నారని తెలిపారు. అధిష్టానం స్పందించి ఎవరినైనా ఒకరిని రాజంపేట నియోజకవర్గానికి ఇన్చార్జిని ప్రకటించాలని వారు కోరారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యము అని వారు అన్నారు.



# ములకలచెరువులో విషాదం

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక పెద్ద చెరువులో శనివారం సాయంత్రం పాత ములకలచెరువు పంచాయతీ ద్వారకనాథ్ రెడ్డి కాలనీకి చెందిన కనికరం మల్లేష్,35 ,కనికరం లావణ్య,12,కనికరం నంద కిశోర్11, వెంకటరమణ కుమార్తె శశాని నందిత13, లావణ్య తల్లి ఈశ్వరమ్మ బట్టలు ఉతకడానికి రావడంతో పిల్లలు నీటిలో ఆడుకుంటూ అలాగే నీటిలో మునిగిపోయారు వారిని రక్షించే క్రమంలో మల్లేష్ నీట మునిగి గల్లంతయ్యారు. స్థానికులు సమాచారం అందజేయడంతో ఎస్సై నరసింహుడు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని స్థానిక యువకులు సుమన్ టీవీ రిపోర్టర్ విజయ్ కుమార్,మహేష్ రెడ్డి, వెంకటరెడ్డి, మణి కంట రెడ్డి, ఎస్సై నరసింహుడు ధైర్య సాహసాలతో నీటిలో దిగి మృతదేహాల్లో గాలించి బయటకు తీశారు. స్థానిక ప్రజలు గ్రామస్తులు వారిని అభినందించారు.




మృతుడు కనికరం మల్లేష్ డ్రైవర్ పని చేస్తూ జీవనం సాగించేవాడు. పది రోజులుగా విధులకు వెళ్లి శనివారం ఉదయం ఇంటికి వచ్చాడని ఈశ్వరమ్మ పిల్లలను తీసుకొని ఇంటి సమీపంలో ఉన్న పెద్ద చెరువు వద్దకు వచ్చి బట్టలు ఉతుకుతుండగా వారి పిల్లలు లావణ్య, నందకిషోర్, పక్కింటి అమ్మాయి నందిత నీటిలో సరదాగా ఆడుకుంటూ అలాగే గల్లంతయ్యారని వారిని రక్షించే క్రమంలో మల్లేష్ వారితోపాటు నీట మునిగిపోయారని ఈశ్వరమ్మ కన్నీరు మున్నీరయింది.



# పాలిష్ పాలిటిక్స్

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కూడా పూర్తి కాకముందే కూటమి లో కుమ్ములాటలు అటు ఉంచితే, తెలుగుదేశం పార్టీలో మాత్రం తెలుగు తమ్ముళ్లు తాము సైకిల్ పార్టీలో ఉన్నామో లేక ప్రతిపక్ష పార్టీలో ఉన్నాము అర్థం కాని పరిస్థితుల తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటన తర్వాత రాజకీయాలు వేగంగా మారుతుంటే, రాజకీయాలతో పాటు కార్యకర్తల్లో కూడా అసంతృప్తి రోజురోజుకు పెరిగిపోతుంది. ఇప్పుడు పార్టీ సంస్థాగత పదవులు కేటాయించే సమయం రావడం, ఎన్నో ఏళు గా టిడిపి పార్టీలో పనిచేస్తూ, టిడిపి నే నమ్ముకున్న చాలామంది ఆ పదవులను ఆశించడం, మరి ఎవరు గ్రూపు వారిది అన్నట్లు ఎవరికి మద్దతుగా నిలిచే వారికి వారు పదవులు కేటాయించేందుకు సిద్ధమవడంతో మరి తాము టిడిపి పార్టీ కోసం కష్టపడ్డ శ్రమ అంత వృధా నేనా అని పలువురు తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం నామినేటెడ్ పోస్టుల్లో మార్కెట్ యార్డ్ చైర్మన్ జనసేనకు వెళ్లడంతో డైరెక్టర్లు, వైస్ చైర్మన్ పదవులు ఉండడం వాటికి పోటీ తీవ్రంగా ఉండడం, ఆ పదవులకు కూడా భజనే ప్రామాణికం కావడంతో కొన్ని మండలాలలో పాలిష్ పాలిటిక్స్ రాజ్యమేలుతుండడంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాక, తమకు టిడిపిలో పదవులు వచ్చే అవకాశం లేక పలువురు తెలుగు తమ్ముళ్లు ఇక టీడీపీకి బాయ్ బాయ్ చెప్పి ఇతర పనులు చూసుకునేందుకు సిద్ధమవుతున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పుడు టిడిపి కోసం అధికార వైసీపీని ఎదుర్కొని అనేక కేసులు పెట్టుకుని గ్రామాలు వదిలి వెళ్ళిపోయిన తమకు అధికారం వచ్చాక కూడా అదేదుస్థితి వస్తుందని అనుకోలేదని, ప్రస్తుతం కష్టపడకుండా పదవులు అనుభవిస్తున్న వారు కాలర్ ఎగరేస్తుంటే కష్టపడి కూడా కన్నీటితో తెలుగుదేశం కార్యకర్తలుగా తాము కార్యాలయాల బయట నిలుచునే పరిస్థితి ఏర్పడింది అని పలువురు చర్చించుకుంటున్నారు.

**పుల్లంపేటలో భజన పరులదే రాజ్యం,,,**

పుల్లంపేట మండలంలో రైల్వే కోడూరు ఇంచార్జ్ దగ్గర పనిచేసే కొంతమంది భజనపరులే అన్ని విషయాలలో వేలు పెడుతూ అసలైన టిడిపి వారికి చుక్కలు చూపిస్తున్నారనే అభిప్రాయాలు తెలుగు తమ్ముళ్లు నుండే వ్యక్తం అవుతున్నాయి. అసలు రైల్వే కోడూరు నియోజకవర్గంలో అత్యంత కీలకమైన పుల్లంపేట మండలానికి సంబంధించి వైసీపీకి బలమైన నాయకులు ఉన్నారు, మరి వారిని ఎదుర్కునేందుకు ఎటువంటి రాజకీయ అనుభవం, బ్యాక్ గ్రౌండ్ లేని అతి సాదాసీదా ఉపాధ్యాయుడుగా సెలవులో ఉన్న ఒక వ్యక్తికి పెత్తనం అప్పగించి అతని ద్వారా పుల్లంపేట మండలాన్ని శాసించాలనుకోవడం మాత్రం మూర్ఖత్వం అవుతున్నది పలువురు తెలుగు తమ్ముళ్లు తెలియజేస్తున్నారు. అసలు పుల్లంపేట మండలంలో వైసీపీ బలం ముందు టిడిపి బలం చాలా తక్కువ. ప్రస్తుతం అధికారం ఉన్న ప్రస్తుతం ఉన్న టిడిపి భజనపరులు తో ముందుకు వెళితే మాత్రం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల వ్యాప్తంగా టిడిపికి ఘోర పరాజయం తప్పదని పలువురు హెచ్చరిస్తున్నారు. మరి ఇప్పటికే రైల్వే కోడూరులో నాయకులు ఎవరు దారి వారు చూసుకుంటే కార్యకర్తలను కూడా అసంతృప్తి జ్వాలల్లో రగిలిస్తూ మారింది కూడా ఎవరి దారి వారు చూసుకునేలా ప్రస్తుత సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని పలువురు తెలియజేస్తున్నారు.

**పదవులు పనిచేసే వారికా, పనికొచ్చే వారికి**

ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో చోటుచేసుకుంటున్న పదవుల పంపకాలు పనిచేసే వారికా లేక పనికొచ్చే వారికా అని తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు. పార్టీ విధివిధానాల ప్రకారం అన్ని విధాల అందరిని సంప్రదించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా, అసంతృప్తి లేకుండా అందరి ఆమోదంతో అన్ని పదవులు భర్తీ చేసేందుకు అధిష్టానం పక్కా మార్గదర్శకాలు జారీ చేశారు. కొన్ని పదవుల్లో మార్గదర్శకాలు పనిచేస్తున్న మరికొన్ని మాత్రం కొందరి పైరవీలు, మొఖమాటాలు, స్వామి భక్తి, భజనలతో పదవులు ఎగరేసుకొని పోతున్నడంతో తెలుగు తమ్ముళ్ల వ్యవహారం బద్దలయ్యే అగ్నిపర్వతంలో ఉంది. మరి వైసీపీ వారిపై తొడలు కొట్టి మరి అధికారం వస్తే మీ కథ తెలుస్తామంటూ ప్రగల్భాలు పలికిన అనేకమంది తెలుగు తమ్ముళ్లు ప్రస్తుతం వైసీపీ వారు దర్జాగా కాలర్ ఎగరేసుకొని తిరుగుతుంటే, సొంత పార్టీలోనే ఉనికి లేక తలవంచుకొని తిరిగే పరిస్థితి తెలుగు తమ్ముళ్లకు దాపురించిందని, మరి అధిష్టానం తెలుగు తమ్ముళ్లకు న్యాయం చేస్తుందో లేదో తెలియదు కానీ పార్టీ కోసం నష్టపోయిన కార్యకర్తలు మాత్రం నేడు మరింతగా బాధపడడం పార్టీకి మంచిది కాదని పలువురు హెచ్చరిస్తున్నారు. మొత్తానికి కష్టపడ్డ వారి కంటే షర్టు నలక్కుండా బ్యానర్లలో దర్శనమిస్తూ, పాలిష్ పాలిటిక్స్ చేసే వారికే అధిక ప్రాధాన్యత లభిస్తుందని పలువురు తెలియజేస్తున్నారు.

## మిల్లు యజమానులకు ఏ గ్రేడ్ రాయిని ఏపీఎండిసి ఇచ్చి మిల్లు వారిని ఆదుకోవాలని వినతి తల్లెం భరత్



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** ఓబులవారివల్లి మండలం మంగంపేటలో తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మంగంపేట మిల్లు యజమానుల పరిస్థితి గురించి మాట్లాడుతూ, మిల్లుల యాజమాన్యాలకు ఏ గ్రేడ్ రాయిని ఏపీఎండిసి ఇచ్చి మిల్లు వారిని ఆదుకోవాలని అన్నారు. ఏపీఎండీసీ యాజమాన్యం సమస్యలను గాలికి వదిలేయడం వలన మంగంపేట అభివృద్ధికి భూములు ఇచ్చిన మిల్లుల యజమానుల పరిస్థితి అగమ్య గోచరమైపోయిందన్నారు. మిల్లు యజమానులకు రాయితీ ఇవ్వకుండా, సబ్సిడీలు రాకుండా కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తున్నారని అన్నారు తక్షణం మిల్లు యజమానులకు ముగ్గ రాయి ఇచ్చి,అప్పుల లో కూరుకుపోయిన యజమానులను ఏపిండిసి యాజమాన్యం ఆదుకోవాల్సిన పరిస్థితి ఉన్నదని, కొందరు దళారుల వలన మిల్లుల యజమానులు తీవ్రమైన ఆందోళన చెందుతున్నారని అన్నారు కష్టాలలో కూరుకుపోయిన మిల్లుల యజమానుల సమస్యలు అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి మిల్లుల యజమానులను సమస్యలు పరిష్కరించి ఆదుకోవాలని కోరారు. అలాగే ఆర్ అండ్ ఆర్ లోని సమస్యలు పూర్తి చేయడమే కాకుండా, ఆర్ అండ్ ఆర్ ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఏపీఎండిసి యాజమాన్యం తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## హార్సిలీహిల్స్ ఘాట్ రోడ్డులో చిరుత పులి సంచారం

**- భయాందోళనల్లో పర్యాటకులు,ప్రజలు,రైతులు**




**బి.కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి.కొత్తకోట మండలంలోని ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీహిల్స్ ఘాట్ రోడ్డులో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. అర్ధరాత్రి సమయంలో కిందకు వస్తున్న పర్యాటకుల వాహనాలు చిరుత పులి వారసపడినట్లు సమాచారం. మూడవ మలుపు తిరుగుతున్న సమయంలో ఎడమవైపు నుంచి కుడివైపు రోడ్డు దాటుతుండగా కారు డాష్ క్యాంలో రికార్డ్ అయిన దృశ్యాలు. ఇటీవల కాలంలో మదనపల్లిలోని పొన్నీటి పాళ్యంలో ఉచ్చులో పడి చిరుత మృతి చెందిన సంగతి విదితమే. తాజాగా బి.కొత్తకోట మండలం,చలి మామిడి అటవీ ప్రాంతంలో రోడ్డుపై చిరుత పులి కనిపించడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. అటవీశాఖ అధికారులు చిరుత పులి కదలికలపై నిఘాఉంచి,దానిని బంధించి ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు ప్రజలు కోరారు.

## నేడు రేపు చిన్నమండెం గడి గ్రామాల్లో ఉచిత ఖత్నా



**పీలేరు మేజర్ న్యూస్:** రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం జామియా మసీదులో ఆదివారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పీలేరు నియోజకవర్గంలోని కలికిరి మండలం గడి గ్రామంలో మదీనా మసీదులో సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ముస్లిం బాలురలకు ఉచిత ఖత్నా చేస్తున్నట్లు అన్నదాత పారిశ్రామికవేత షేక్ షఫీ ఉల్లా శనివారం తెలిపారు. ఖత్నా సమయంలో వారికి తోడుగా ఇద్దరు సహాయకులు ఉండాలని ఉచిత మందులతో పాటు నిత్యవసర సరుకులు కూడా పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా గత 20 సంవత్సరములుగా సుమారు పదివేల మంది బాలురకు ఉచితఖత్నా చేయించానని అంతేకాకుండా ప్రతి సంవత్సరం రంజాన్ నెలలో ఉపవాసం ఉండే భక్తులు తెల్లవారుజామున పుష్టికరమైన ఆహారాన్ని అందిస్తున్నానని ముస్లింలలో ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు నా వంతు సహాయం అందిస్తున్నారని షేక్ షఫీ ఉల్లా తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో వస్తువులు రిజిస్టర్లు ధ్వంసం



**సుండుపల్లి మేజర్ న్యూస్:** సుండుపల్లి మండల కేంద్రంలోని దిగువగుల్లపల్లి ఎంపీపీ పాఠశాల నందు పాఠశాల యొక్క ప్రహరీని దూకి కొందరు వ్యక్తులు స్కూల్ తాళాలు పగలగొట్టి పెయింట్తో బోర్డుపై రాసినటువంటి అక్షరాలను పెయింట్తో చెరిపేసి లవ్ సింబల్ వేసి జీకే ఎఫ్.కె అని లవ్ సింబల్ వేసి రిజిస్టర్లు చింపేసి స్కూల్ ఆవరణంలో ఆఫీసు రూంలో కుర్చీలు బెంజిలు అన్ని పగలగొట్టడం జరిగింది శనివారం ఆయా వెళ్లి పరిశీలించగా వస్తువులు చిందర భందరంగా పడి తలుపులు తెరిచి ఉండడంతో హెచ్ఎం కృష్ణవేణికి తెలియజేయడంతో హెచ్ఎం పరిశీలించి చదువుకునే పిల్లల పాఠశాలను ఈ విధంగా చేయడం దారుణమని ఈ విధ్వంసానికి పాల్పడినటువంటి వారిని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి వారిపై కేసు నమోదు చేయాలని ఎస్సై శ్రీనివాసులకు స్కూల్ హెచ్ మ్ కృష్ణవేణి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మేజర్ న్యూస్:** సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామపంచాయతీ కనుములోపల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీశ్రీశ్రీ మందగిరి శనీశ్వర స్వామికి శనివారం ఉదయం శనిత్రయోదశి కావడంతో భక్తులు తెల్లవారుజామున స్వామివారిని దర్శించుకుని తైలాభిషేకం చేశారు వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ ని కలిసిన టిడిపి యువ నాయకులు,,,



**రాజంపేట, మేజర్ న్యూస్:** రాజంపేట మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జి. శ్రీనివాసులను రాజంపేట టిడిపి యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ రాజంపేట మున్సిపాలిటీ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, అన్ని విధాల అధికారులకు టిడిపి నాయకులుగా తాము అన్ని సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి జగదభి పాండురాజు,తేజాల ఆనంద్, తెలుగు యువనాయకుడు జడ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ట్రైన్ కింద పడి వృద్ధురాలు మృతి



రాజంపేట క్రైమ్ మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా పుల్లంపేట మండలం రైల్వే స్టేషన్ సమీపంలో శనివారం పసుపులేటి సీతమ్మ (61) అనే మహిళ ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం రామేశ్వరం నుంచి ఒక వెళ్తున్న రైలు కింద పడినట్టు రైల్వే పోలీసులు తెలిపారు. మృతురాలు దేవసముద్రం వడ్డేపల్లి గ్రామం గా గుర్తిం చారు. కుటుంబ సభ్యుల విచారణలో పసుపులేటి సీతమ్మ అనారోగ్య సమస్యలతో ఆత్మహత్య చేసుకున్నట్లుగా రైల్వే పోలీసుల విచారణలో వెల్లడయ్యింది.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రవాద దాడిపై జనసేన నాయకులు నిరసన :

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్**జమ్మూ కాశ్మీర్‌లోని బైసరన్ ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడి ఘటనలో 28 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటనపై జనసేన పార్టీ నాయకులు తీవ్రంగా ఖండన వ్యక్తం చేసింది. ఈ దుశ్చర్యను ఖండిస్తూ మృతులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంతాపం తెలిపారు. ఈ ఘటన పై నిరసన తెలియజేస్తూ జనసేన పార్టీ తరఫున మూడు రోజుల పాటు సంతాప కార్యక్రమాలు నిర్వహించాలంటూ జనసేన నాయకులకు పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా మానవహారాలు నిర్వహించి ఉగ్రవాద దాడిని నిరసించాలంటూ ఆదేశించారు. ఈ ఆహ్వానానికి స్పందనగా రైల్వే కోడూరు పట్టణంలోని మెయిన్ రోడ్‌లో ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ నేతృత్వంలో భారీ స్థాయిలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ దేశ భద్రతకు ముప్పుగా మారుతున్న ఉగ్రవాదాన్ని దేశ ప్రజలంతా కలిసికట్టుగా ఎదుర్కోవాలని అన్నారు. అమాయకులపై దాడి చేయడం అమానుష చర్య ఇలాంటి దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర జనసేన నాయుకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## శబరి ఆశ్రమంలో అన్నదానం

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :**బురకాయలకోట యంగ్ ఇండియా సేవా ఫౌండేషన్ సభ్యులు భాస్కర్ స్నేహితురాలు రూపకళ పుట్టిన రోజుని పురస్కరించుకొని శనివారం బెంగుళూరు నగరంలోని శబరి ఆశ్రమంలోని 80 మంది వృద్ధులు మరియు పిల్లలకు అన్నదానం,మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజు వేడుకలు నిరాడంబరంగా జరుపుకొని అందుకు ఖర్చు చేసే సొమ్ముతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పుట్టినరోజు వేళ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించిన రూపకళను అభినందించారు. ఈ కార్యక్రమంలో రూపకళ,మౌనిక,భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులను ఆకట్టుకున్న అర్జునుని తపస్సు

**వీరబల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని మట్లి తోగట పల్లి వద్ద మాండవ్య నది ఒడ్డున వెలసిన శ్రీ కోదండ రామస్వామి దేవాలయం వద్ద గత వారం రోజుల నుండి జరుగుతున్న మహాభారత యజ్ఞంలో భాగంగా శనివారం జరిగిన అర్జునుని తపస్సు కార్యక్రమం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అర్జునుడు తపస్సు మాను ఎక్కే కార్యక్రమంలో భాగంగా భక్తులు పాల్గొని తరించారు. అర్జునుని తపస్సు దగ్గర సంతానం లేని స్త్రీలు వరపడడం జరిగింది. భక్తులు తమ కోరికలు తీర్చాలంటూ దగ్గర ప్రత్యేక పూజలు చేసి కయా కర్పూరం ఇచ్చి హారతి పట్టారు.



# మూగజీవాల సంరక్షణలో పశువైద్యుల సేవ అనిర్వచనీయం

## జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మూగజీవాల ఆరోగ్య సంరక్షణలో పశువైద్యుల సేవ అనిర్వచ నీయమని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా సంయుక్త కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ పశు వైద్యుల సేవలను గౌరవించడం మరియు పశువుల ఆరోగ్య సంరక్షణలో వారి పాత్రను గుర్తించడానికి ప్రపంచ పశు వైద్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివరి శనివారం రోజున జరుపుకుంటున్నా మన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయము మరియు పశు పోషణ అని పేర్కొన్నారు. పశు పోషణలో రైతులకు గొర్రెలు, మేకలు మాంసం, కోళ్ల నుంచి గుడ్లు, మాంసం ఉత్పత్తితో పెంపకందారులకు ఆదాయం లభిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కొన్ని కోట్ల మూగజీవాలకు పశువైద్య సిబ్బందే కొండంత అండగా నిలుస్తున్నారన్నారు. పశు ఆసుపత్రుల్లో మందులు పంపిణీ చేయడంతో పాటు వాటి పునరుత్పత్తికి కృత్రిమ గర్భధారణ, శస్త్రచికిత్సలు, వ్యాధి నిరోధక టీకాలు, సంచార వాహనాల ద్వారా పశువులకు ఇంటి వద్దే అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నారు అన్నారు. మూగ జీవాలను చీదరించుకోకుండా విశిష్ఠ సేవలు అందిస్తున్న పశువైద్యులను గౌరవించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరండిఆర్ఓ మధుసూదన్ రావు మాట్లాడుతూ పశు వైద్యులు కేవలం జంతు వైద్యులు మాత్రమే కాదని, ప్రజారోగ్య రక్షణలో ఫ్రంట్ లైన్ వారియర్స్ అని కొనియాడారు. పశువులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రజారోగ్యం బాగుంటుందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ప్రజలు మరియు పశువులు కలిసి జీవించడం జరుగుతుందని, పశువుల ఆరోగ్యం బాగుంటేనే గ్రామీణ ప్రజల ఆరోగ్యం బాగుంటుంద న్నారు. తనకు స్వతహాగా మూగజీవాలంటే ప్రేమ అని, తనకు కూడా పశు వైద్య అంటే ఇష్టమని అయితే అనుకొని పరిస్థితులలో రెవెన్యూ శాఖ అధికారిగా పనిచేస్తున్నానన్నారు. మూగజీవాలు కేవలం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మాత్రమే సేవలందించడం లేదని, పోలీసు శాఖ అధికారులకు శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందిస్తున్నాయన్నారు. అనంతరం జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై మాట్లాడుతూ మూగజీవాలసంరక్షణలోఉన్నపశుసంవర్ధకశాఖ అధికారిగా ఉన్నందుకు, వాటి సంరక్షణ పోషణలో భాగమైనందుకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సంవత్సరం పశువైద్య దినోత్సవాన్ని యానిమల్ హెల్త్ టేక్స్ ఎ టీం అనే దీంతో జరుపుకుంటున్నామన్నారు. మహాత్మా గాంధీ చెప్పినట్లుగా ఒక దేశ నైతిక అభివృద్ధి ఆ దేశ పశువుల పట్ల ప్రజలు ప్రవర్తించే విధానంపై ఆధారపడి ఉంటుందన్నారు. ఏ దేశమైనా ఆర్థిక అభివృద్ధి



తో పాటు నైతిక అభివృద్ధి సాధించినప్పుడే అభివృద్ధి చెందిన దేశంగా పరిగణించబడుతుందన్నారు. నైతిక అభివృద్ధి సాధిం చాలంటే పశువుల పట్ల మానవతా దృక్పథంతో ఉండాలనన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మూగజీవాలకు సేవలు అందించడం ఎంతో ఆనందం కలిగిస్తుందన్నారు. జిల్లాలోని పలు పశువైద్యశాలలలో టాయిలెట్లు సరిగా లేవని, వాటికి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారిని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ మధు సూదన్‌రావు,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్ళై, మదనపల్లి, రాజంపేట, రాయచోటి ఉపసంచాల కులు సత్య నారాయణరావు, విజయభాస్కర రావు,విజయ కుమార్, సహాయ సంచాలకులు, జిల్లాలో పనిచేస్తున్న పశు వైద్యులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

## నేర సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని, జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ.ఇ.జి.అశోక్ కుమార్ ఐపియస్ ఆదేశాల మేరకు, నేర సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ (పరిపాలన).యం.వెంకటాద్రి పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో నెలవారీ "నేర సమీక్షా" సమావేశం రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారులకు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ముఖ్యంగా గ్రేవ్ (తీవ్రమైన) కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో నాణ్యత పెంచాలని, శాస్త్రీయ ఆధారాలను సేకరించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. నేరస్తులకు శిక్ష పడేలా పటిష్టమైన సాక్ష్యాధారాలతో చార్జ్ షీట్లను నిర్ణీత గడువులోగా కోర్టులో దాఖలు చేయాలని స్పష్టం చేశారు. దొంగతనాలు, ముఖ్యంగా రాత్రి సమయాల్లో జరిగే నేరాలను అరికట్టడానికి బీట్ పోలీసులు, రక్షక్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, గస్తీ ముమ్మరం చేయాలని సూచించారు. రహదారి భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి పరిష్కార మార్గాలు చూడాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించడానికి నిఘా పెంచాలని,స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "ప్రజా సమస్యలపరిస్కార వేదిక"కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై తక్షణమే విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. పోలీసు శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలన్నారు. మహిళలు, బాలికలు, బలహీన వర్గాలపైజరిగే నేరాల పట్ల మరింత సున్నితంగావ్యవహరిం చాలని, వారికి భరోసా కల్పించాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ వంటి సాంకేతిక వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని, క్రైమ్ మ్యాపింగ్ ద్వారా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై దృష్టి పెట్టాలని సూచించారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో, రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామనాథ్ హెగ్డే ఐపియస్ , సీఐలు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

# కాశ్మీర్ హత్యాకాండ పై న్యాయవాదుల నిరసన ర్యాలీ




**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్ :** కాశ్మీర్ లోని పెహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దారుణ హత్యకాండకు నిరసనగా రాయచోటి బార్ సోసియేషన్ న్యాయవాదుల ఆధ్వర్యంలో శనివారం ఉదయం రాయచోటి పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ఉదయం 10:30 గంటలకు రాయచోటి కోర్టు నుండి న్యాయవాదులు,ప్రజా ప్రజాసంఘాలు, న్యాయవాద గుమస్తాలు కలిసి రాయచోటి ఎమ్మార్వో కార్యాలయం పాత బస్టాండు, నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. పర్యాటకులను హతమార్చిన ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయుల ఐక్యతను చాటాలని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. సామాన్యులు ఉగ్రవాదుల తూటాలకు బలికాకుండా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డి భాష, భారత న్యాయవాదుల సంఘం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టీ. ఈశ్వర్, ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజ నేయులు, రజక సంఘం నాయకులు, రమేష్,శ్రీనివాసులు, రమణ, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి నాయి బ్రాహ్మణ సంఘం నాయకుడు రమణ, న్యాయవాదులు టీవీ రమణ హ్యూమయున్ భాష, రాజకుమారి చంద్రిక,వరలక్ష్మి, కుశనుమ, నాగాముని, ఖాదర్బాషా, జనార్ధన్ రెడ్డి, నిరంజన్, చిన్నయ్య, వీరభద్ర,రామాంజనేయులు, సయ్యద్ బాషా, , అజంతుల్లా, గంప సుబ్బరాయుడు, వెంకటరమణమూర్తి, దేవేందర్ రెడ్డి, శివకుమార్, కేఈటివి రమణ, న్యాయవాద గుమస్తాల సంఘం అధ్యక్షుడు సుబ్బరామయ్య, రాజా,రామకృష్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాల "ఆరంభ్ 2024"

## నూతన విద్యార్థులకు హర్షోత్సాహభరిత స్వాగతం



**రాజంపేట రూరల్,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో "ఆరంభ్ 2024" పేరుతో నూతన విద్యార్థులకు ఘన స్వాగత కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఎస్సీ (హాన్స్) వ్యవసాయ శాస్త్రం మొదటి సంవత్సరం విద్యార్థులను ఆహ్వానిస్తూ, పరస్పర పరిచయాన్ని పెంపొందించేందుకు, వారి ప్రతిభను వెలికితీయడానికి ఈ కార్యక్రమం మౌలిక వేదికగా నిలిచింది. విద్యార్థులకు కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపేలా వేడుక కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఇ. సాయిబాబా రెడ్డి (ఉపకులపతి, అన్నమాచార్య విశ్వవిద్యాలయం) హాజరయ్యారు. గౌరవ అతిథులుగా వైస్ చైర్మన్ చొప్పా ఎల్లా రెడ్డి, డా. ఎన్. మల్లికార్జున రావు (రిజిస్ట్రార్) మరియు అధ్యక్షత వహించిన డా. డి. లోకనాథ రెడ్డి (డీన్, వ్యవసాయ కళాశాల) పాల్గొన్నారు. వారు విద్యార్థులకు ప్రేరణాత్మక సందేశాల ద్వారా కృషి, ఆవిష్కరణలుసమగ్ర అభివృద్ధి ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులు తమ విద్యా ప్రయాణాన్నిపట్టుదలతోకొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీ, ఉద్గార పోటీ, చిత్రలేఖన పోటీ, మ్యూజికల్ చెయర్స్ వంటి వివిధ సృజనాత్మక ఉత్సాహపూరిత కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను








నిరూపించుకున్నారు. "ఆరంభ్ 2024" నూతన విద్యార్థులకు మధురమైన జ్ఞాపకాలను అందించినదేకాక, అన్నమాచార్య విశ్వవిద్యాలయ కుటుంబంలో భాగమైన అనుభూతిని గాఢం చేసింది. కార్యక్రమాన్ని విజయ వంతంగా నిర్వహించిన గౌరవ అతిథులు, అధ్యాపకులు, నిర్వాహకులు మరియు విద్యార్థులకు కళాశాల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి సర్కార్‌తోనే రాష్ట్ర అభివృద్ధి : గాజుల ఖాదర్బాషా



**రాయచోటి రూరల్ మేజర్ న్యూస్** : కూటమి సర్కార్ తోనే రాష్ట్ర అభివృద్ధి అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. శనివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూనిరుద్యోగుల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడ ని తెలిపారు చంద్రబాబు నాయుడు పుట్టినరోజున డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసి 16,347 పోస్టులను అర్తి చేసేందుకు సిద్ధమైన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని తెలిపారు పెన్షన్ల విషయంలో ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వని విధంగా వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు 6000 రూపాయలు దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు పదివేల నుండి 15వేల వరకు పెన్షన్లు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని తెలిపారు.భర్తకు పెన్షన్ వచ్చి భర్త చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ ఇచ్చేందుకు ఆలస్యం చేయకుండా ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు. చంద్రబాబు నాయుడు కేవలం రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించారే తప్ప వైసిపి నాయకులు మాదిరిగా దోచుకున్న విధంగా ఎప్పుడూ ఆలోచించలేదని తెలిపారు. ఆయన చివరి వరకు కూడా ప్రజల కోసమే ప్రాణాలు అర్పిస్తారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుచేయడం జరిగింది అని తెలిపారు అలాగే అన్నా క్యాంటీన్లు పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు పరిశ్రమలు గత ప్రభుత్వంలో ఏపీకు రావాలంటే భయపడేవారని ఇప్పుడు వారే స్వచ్ఛందంగా వచ్చి ఎం ఓ యు చేసుకుంటున్నారని తెలిపారు పారిశ్రామికవేత్తలకు చంద్ర బాబు నాయుడు పైన ఉన్న నమ్మకానికి నిదర్శనం అని తెలిపారు. వైసిపి నాయకులుఆలోచించుకునిమాట్లాడాలని తెలిపారు రాష్ట్రంలో క్రైమ్ ఎక్కడ కూడా తెలుగుదేశం పార్టీ నాయకులూ చేయడం లేదని తెలిపారు.చేస్తున్నది చేయిస్తున్నదికూడా వైసిపి నాయకులు అని చెప్పారు గనులను కొల్లగొట్టి కోట్ల రూపాయలు గడించింది వైసిపి ప్రభుత్వం లోనే అని తెలిపారు నారా లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ ప్రజలకు ఏ కష్టం వచ్చినా కూడా ఆ కష్టం తమదే అనిభావించి స్వయానా వారే వెళ్లి పరామర్శిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో చెప్పిన హామీ ప్రకారంగా సముద్రంలో వేట విరామ సమయంలో మత్స్యకారులకు ఆర్థిక సాయం ఒక్కో మత్స్యకార కుటుం బానికి 20,000 ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు శ్రీకాకుళం జిల్లాలో శ్రీకారం చుట్టారని తెలిపారు. తద్వారా 129178 కుటుంబాలకు 258 కోట్ల రూపాయలు వారికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఎస్ సి వర్గీకరణ జరగడం ఆ తర్వాత వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో ఎస్సీ కులాల వారికి ఎంతో మేలు జరిగిందని తెలిపారు అదేవిధంగా ఎవరైతే క్రీడలలో జాతీయ అంతర్జాతీయ విభాగాలలో రాణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్రీ పర్సెంట్ రిజర్వేషన్ కల్పించడం ఒక్క చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని తెలిపారు.ఈ సమావేశంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ నాయుడు,అమీర్‌వెంకటరమణ ,హైదర్, రోఫా, ఠాగూర్ పాల్గొన్నారు.

# మా గ్రామంలో రామాలయం నిర్మించండి



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలంసాలాబాద్ పంచాయతీ మల్కాట్పల్లి విద్యానగర్‌గ్రామంలోగత23 సంవత్సరాలు గా గ్రామం ఏర్పడినప్పుడు నుండి ఇప్పటి వరకు ఎటువంటి దేవాలయం లేదని ప్రభు త్వ స్పందించి రామాలయం ఏర్పాటు చేయా లని అన్నమయ్య కళాక్షేత్రం భజన మండలి జిల్లా అధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో గ్రామస్తులు అధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాముడు దేవాలయం నిర్మించాలని గత రెండునెల క్రితం పవన్ కళ్యాణ్ వద్దకుకూడా వెళ్లి వినతి ఇచ్చా మని సంబంధితఅధికారులు కాలయా పన చేస్తూ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సంబంధిత అధికా రులు రామాలయ నిర్మాణం కొరకు అధికారుల స్పందించాలని కోరారు.

# జీవో ఎమ్మెస్ 30పై ప్రజలకు అవగాహన కల్పించండి

## – తహశీల్దార్ మహబూబ్ చాంద్



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహబూబ్ చాంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎమ్మెస్ 30పై ప్రజలకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ మహబూబ్ చాంద్ వీఆర్వోలను ఆదేశించారు. 2019 సంవత్సరానికి ముందు ప్రభుత్వ స్థలాలలో పట్టా లేకుండా నిర్మించుకున్న గృహాల క్రమబద్ధీకరణకోసంఈపథకాన్ని ప్రవేశపెట్టినట్టు ఆమె తెలిపారు. అర్హులైన వారు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# మహిళల భద్రత కోసం శక్తి మొబైల్ యాప్

## సీఐ వెంకటేశ్వర్లు

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి మొబైల్ యాప్ను మహిళ, యువత తమ మొబైల్లో డౌన్లోడ్ చేసుకొని తప్పనిసరిగారిజిస్ట్రేషన్‌చేసుకోవాలని రైల్వే కోడూరురూరల్ సీఐ వెంకటేశ్వర్లు కోరారు. తహశీల్దార్‌శుక్రవారంపోలీస్‌స్టేషన్లో ఆయన మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్లో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో సహాయంసులువుగా పొందవచ్చని అన్నారు.



# ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

## నిండు ప్రాణాన్ని కాపాడిన సిద్ధవటం పోలీసులు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :**
భార్య అనారోగ్యాల కారణం చేత మృతి చెందుతుందని గమనించి మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నిస్తున్న ఓ వృద్ధుని నిండు ప్రాణాన్ని సిద్ధవటం పోలీసులు కాపాడి మానవత్వం చాటు కున్నారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి సమీపం లోని కనుమలో పల్లి గ్రామం రైల్వే స్టేషన్ లో రైలు క్రిందపడి ఆత్మహత్యాయత్నం చేసుకోబోతున్నట్లు సమాచారం రావడంతో ఓ వృద్ధుని ఆత్మహత్యా యత్నాన్నిఅడ్డుకొని పోలీసులు నిండు ప్రాణం కాపాడారు ఈ సందర్భంగా మండల ఎస్సై మహమ్మద్ రఫీ శనివారం మాట్లాడుతూ అట్లూరు క్రాస్ రోడ్డు నివాసమున్న అబ్బి రెడ్డి అనే వయోవృద్ధుడు తన భార్య లక్ష్మీదేవి ఆరోగ్యం గత కొన్ని రోజులుగా సరిగా లేకపోవడంతో ఆమె మృతి చెందుతుంది అనే మనస్పార్థంతో రైలు కిందపడి మృతి చెందాలని నిర్ణయించుకొని ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్నట్లు రైల్వే అధికారులు సమాచారం తెలపడంతో ఆత్మహత్య యత్నం చేసుకోబోతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ తరలించి వారి బంధువులకు అప్పగించామని ఆయన అన్నారు రైల్వే ట్రాక్ సమీపాన కొత్త వ్యక్తులు ఎవరైనా కనపడితే మాకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాలలో ప్రవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు




**నందలూరు మేజర్ న్యూస్**: స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నాగిరెడ్డిపల్లి నందు జరిగిన కార్యక్రమంలోనందలూరు మండలం లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని మండల విద్యాశాఖ అధికారులు ఎల్. నాగయ్య సి. ఆర్ అనంతకృష్ణ తెలియజేశారు. మండల లో ప్రథమ స్థానంలో టి. మణిదీప్ 589 మార్కులు ( జడ్.పి.హెచ్.ఎస్ పాటూరు), 2రెండవ స్థానంలో కె వెంకట శైలజ 579 మార్కులు( ఎం జె పి బి సి వెల్ఫేర్ స్కూల్), మూడో స్థానంలో ఎం షణ్ముఖ శ్రీనివాస్ 578 మార్కులు (జడ్పీహెచ్ఎస్ పాటూరు) సాధించారు. మండలంలోని ప్రభుత్వ హైస్కూల్ అన్నింటిలో కలిపి దాదాపుగా 20 మంది విద్యార్థులు 500 కు పైగా మార్పులు సాధించారు.అలాగే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి తల్లిదండ్రులు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా పూర్తిగా ఉచితంగా విద్యను పొందవచ్చని అందుకు ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తుందని, మీ పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఎల్లవేళలా మా ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని మండల ప్రజలందరికీ తెలియజేస్తున్నాం. మీ పిల్లలందరినీ ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మన ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించి చదివించు కోవాలని ప్రజలందరినీ కోరుచున్నామనీ మండల విద్యాశాఖ అధికారులుతెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారులు మండల ప్రభుత్వ ఉపాధ్యాయ బృందం గ్రామంలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు జనరల్ సెక్రెటరీ లీలా కృష్ణయ్య, ప్రెసిడెంట్ షఫీ ఉల్లా, మహేశ్వర బాబు, సంజీవ ప్రసాద్, అశోక్ కుమార్, రమేష్ బాబు, కృపానందం, లక్ష్మీ రాజ్యం, లక్ష్మీకాంతమ్మ, గాయత్రీ దేవి,సందాని తదితర మండల ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు.

# దేశంలో ఉగ్రదాడులను కేంద్ర ప్రభుత్వం అరికట్టాలి

## – కాశ్మీర్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలి

## – కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కాశ్మీర్ రాష్ట్రం పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా అన్నారు.శనివారం తన కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద దాడులపైన కేంద్ర ప్రభుత్వం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాల్పుల ఘటన నేపథ్యం లో కాశ్మీర్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని కోరారు.కాశ్మీర్ అందాలను వీక్షిం చడానికి వచ్చిన అమాయక పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కాల్పులను తీవ్రంగా ఖండించారు.ఉగ్ర వాదాన్ని అంత మొందించడానికి దేశ ప్రజలంతా ముక్తకంఠంతో ఐక మత్యాన్ని చాటిచెప్పాలని పిలుపు నిచ్చారు.భారతదేశం శాంతికి బిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనంగా ఉంటే ఉగ్రముఖల



కాల్పుల ఘటనలు దుర్మార్గమన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజల ప్రాణాలకు ఆస్తులకు భద్రతను పెంచాలని కోరారు.ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని,క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అలాగే కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 25 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు

– జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి వెల్లడి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి లయన్స్ క్లబ్ నందు 25 ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ నివేదిత మరియు జోనల్ చైర్మన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారిలు సంయుక్తంగా తెలిపారు.స్థానిక లయన్స్ కంటి ఆసుపత్రిలో శనివారం ఉచిత క్యాటరాక్ట్ సర్జరీలు పూర్తి చేసుకొన్న వారికి వైద్యులు సూచనలు,మందులు అందించి వారి ఇండ్లుకు పంపడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లి ప్రత్యేక కార్యాచరణలో ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిరంతరం కొనసాగుతున్నాయన్నారు.ఈ సేవలు అవసరమైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.గ్రామీణ,పట్టణపేద ప్రజలు అంధత్వంతో ఇబ్బంది పడకుండా వారి కుటుంబాల్లో వెలుగులు నింపడం కోసమే లయన్స్ క్లబ్ ఎల్లప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఇందు కోసం తరచు ఉచిత కంటి పరీక్ష శిబిరాలు నిర్వహిస్తు కంటి సమస్యలు వున్న వారిని గుర్తించే కార్యక్రమం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి,లయన్స్ కంటి ఆసుపత్రి సిబ్బంది,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు




**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరుమండలంకే బుడుగుంట పల్లిలో ఉంటున్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కళాశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం సమావేశం జరిగింది.ఈ సమ్మావేశంలో పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది సురేష్ మాట్లాడుతూ..కళాశాల అభివృద్ధికి తమ సంఘం ఎప్పుడు ముందు ఉంటుందని భవిష్యత్లో ఏబాధ్యత ఇచ్చిన సహాయ సహకారాలుఅందిస్తామన్నారు. అంతేకాకుండా కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పారిశ్రామికవేత్తమాచినేనివిశ్వేశ్వర నాయుడు తదితరులు ఈ సమావేశంలో పాల్గొనీ ముఖ్య నిర్ణయాలు తీసుకోవడం జరిగినది అని మీడియా వారికి సమాచారం అందించారు.

## చిప్పిలి శ్రీ పాలేటి గంగమ్మ ఆలయంలో విశేష పూజలు

– పెద్దఎత్తున హాజరైన భక్తులు,చిప్పిలి గ్రామస్తులు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఇటీవల చిప్పిలి శ్రీ పాలేటి గంగమ్మ ప్రాణప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగిన సంగతి విధితమే.అప్పటి నుండి ప్రతిరోజు అమ్మవారికి ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యుడు పసుపులేటి వరప్రసాద్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం అమ్మవారికి అత్యంత వైభవంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భక్తులు,చిప్పిలి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.అదేవిధంగా భక్తులకు పంచామృతం, తీర్థప్రసాదాలు,అన్నప్రసాద వితరణ గావించారు.ఈ సంద ర్భంగా పసుపులేటి వరప్రసాద్ మాట్లాడుతూ చిప్పిలి గ్రామదేవత అయిన శ్రీ పాలేటి గంగమ్మ వరాలిచ్చే తల్లిగా,కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధిగాంచిం దన్నారు.దాతలు,చిప్పిలి గ్రామస్తుల సహకా రంతో గర్భగుడి పునర్నిర్మాణం,అమ్మవారి ప్రాణం ప్రతిష్ట పూర్తయిందని 48 రోజులపాటు అర్చకుల ఆధ్వర్యంలో ప్రతిరోజు అభిషేకాలు ఉంటా యన్నారు.అమ్మవారి చల్లని ఆశీస్సులతో ప్రజలంతా ఆనందంగా జీవించాలని, అదేవిధంగా శ్రీపాలేటి గంగమ్మను ప్రజలు దర్శించుకుని ఆ మహాతల్లి కృపకు పాత్రులు కావాలని పిలుపునిచ్చారు.



## రీ సర్వేలో తన భూమిని తారుమారు చేశారని రైతు ఆగ్రహాం



– ఉరితాడుతో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఓ రైతు శనివారం ఉరితాడుతో వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశాడు.మండలంలోని గండువారిపల్లికి చెందిన రైతు సుదర్శనకి సర్వే నెంబర్ 797లో 2ఎకరాల భూమి ఉంది.రీసర్వేలో రైతు భూమిని రెవిన్యూ అధికారులు గుమ్మ సముద్రం పంచాయతీకి చెందిన ఒక నాయకుడు అతని ప్రోబలంతో గతంలో తారుమారు చేశారు.దీంతో వన్ – బి,అడంగల్ కూడా రావడం లేదు.ఈవిషయమై పలుమార్లు తహసిల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది.ఈ సందర్భంగా రైతు సుదర్శన్ మాట్లాడుతూ గతంలో కూడా తాను పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయగా సమస్యను పరిష్కారిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారన్నారు.కానీ ఇంతవరకు న్యాయం చేయలేదని దీంతో తహసిల్దార్ ఆఫీస్ ఎదుట ఉరితాడుతో నిరసన వ్యక్తం చేశాడు.తనకు వంశపారంపర్యంగా వస్తున్న భూమిని ఆన్లైన్ చేయడానికి అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.తన భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ బుక్ బ్యాంకులో పెడితే రుణం వస్తుందని,దాంతో కూతురు చదువు కోసం మరియు భూమి సాగు చేసుకోవచ్చని తెలిపారు.అధికారులు సమస్యను పరిష్కరించకపోతే ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు.సర్వేయర్ ముబారక్ వచ్చి మంగళవారం అందరినీ పిలిచి నీకు న్యాయం చేస్తామని తెలిపారు.నీకు న్యాయం చేయకుంటే నాపైనే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని రైతు సుదర్శనకు తెలిపాడు.ఎట్టి పరిస్థితుల్లోనూ ఈనెల 29 అనగా మంగళవారం సర్వే చేసి నూటికి నూరు శాతం న్యాయం చేస్తానని సర్వేయర్ తెలిపారు.దీంతో ఆఫీస్ ఎదుట నిరసన తెలుపుతున్న సుదర్శన్ నిరసన విరమించారు.దీంతోపాటు మరికొందరు కూడా ఇటువంటి సమస్యతోనే ఆఫీస్ ముందర నిరసన తెలుపుగా అందరి భూ సమస్యలను పరిష్కరిస్తానని సర్వేయర్ ముబారక్ వారికి హామీ ఇవ్వడంతో అక్కడనుండి వెళ్ళిపోయారు. ఇప్పటికైనా రీ సర్వేలో దొర్లిన తప్పులను రెవెన్యూ అధికారులు సరిదిద్దాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజలని మంత్రముగ్ధుల్ని చేస్తున్న జలకన్య ఎగ్జిబిషన్

– ప్రత్యేక ఆకర్షణగా వివిధ రాష్ట్రాల కళారూపాలు,చిత్రాలు





**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణం,కదిరి రోడ్,టిప్పుసుల్తాన్ గ్రౌండ్ నందు అంతర్జాతీయస్థాయి జలకన్య ఎగ్జిబిషన్ ప్రజలకు ప్రత్యేక అనుభూతులని పంచుతోంది.ఈ సందర్భంగా శనివారం ఎగ్జిబిషన్ యజమానులు అంజూమ్ ఖాన్, శ్రీనివాస్, మేనేజర్ నారాయణ స్వామి మాట్లాడుతూ మార్చి 30న ప్రారంభమైన ఎగ్జిబిషనుకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు.ముఖ్యంగా ఫిష్ అక్వేరియం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోందన్నారు.అదేవిధంగా పెద్దలకు,పిల్లలకు ఆహ్లాదకరమైన అనేక రకాల రైడ్‌లు,భారతదేశంలోని అన్ని రాష్ట్రాల కళారూపాలు, కళాకృతులు, చిత్రాలుతినుబండారాలు,ప్రదర్శనలు ఉన్నాయన్నారు.అన్ని వయస్సుల ప్రజలు ఈ ప్రత్యేకమైన కార్యక్ర మంలో పాల్గొని ఆస్వాదించ వచ్చునన్నారు.జలకన్య ఎగ్జిబిషన్ మరో 43 రోజుల పాటు కొనసాగుతుందని మరిన్ని ప్రత్యేక ప్రదర్శనలు, కార్యక్రమాలు నిర్వహించబడుతాయన్నారు.ఈ ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలలో ఆనందాన్ని నింపడమే తమ లక్ష్యమన్నారు.మదనపల్లె నియోజకవర్గం ప్రజలు జలకన్య ఎగ్జిబిషన్ సందర్శించి ప్రదర్శనలను ఆస్వాదించాలని కోరారు.

## భారతదేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

– మదనపల్లెలో యుపీఎస్ఎఫ్ – ఏపీ ఆధ్వర్యంలో ర్యాలీ







**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కాశ్మీరులోని పెహల్గాం ప్రాంతంలో అమాయక పర్యాటకులపై విచక్షణా రహితంగా కాల్పులు జరిపి దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ,దేశ ప్రజల మధ్య మతకల్లోలాలు సృష్టించాలని జరిపిన ఉగ్రవాద దాడులను ఖండిస్తూ,మృతి చెందిన వారికి సంతాపం,వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ అన్-ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ రాష్ట్ర ఫెడరేషన్ యుపీఎస్ఎఫ్ – ఏపీ ఆధ్వర్యంలో మదనపల్లి పట్టణంలో శనివారం నిర్వహించారు.ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ,భారతీయుల ఐక్యత వర్ధిల్లాలి,అనే నినాదాలు బెంగళూరు బస్టాండ్ వద్ద ప్రారంభమై పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఇందులో యుపీఎస్ఎఫ్ ఏపీ అనుబంధ పాఠశాలలైన,న్యూ క్రిసెంట్ స్కూల్,ఉషోదయ స్కూల్, రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమీ స్కూల్,శ్రీ శారదా విద్యానికేతన్ స్కూల్,ఆక్స్ఫర్డ్ ఇంటర్నేషనల్ స్కూల్,శ్రీ విద్యానికేతన్ స్కూల్,సన్ రైజ్ స్కూల్,తాజ్ స్కూల్ కరెస్పాండెంట్లు,ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగ్రవాదం నశించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా యుపీఎస్ఎఫ్ – ఏపీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ప్రవీణ్ కంటి మహంతి మాట్లాడుతూ దేశంలో ఉగ్రవాదాన్ని అంతమొందించాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై ఐక్య రాజ్యసమితి కఠిన ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

# ఉగ్రవాదుల దాడిలో అమాయకులు బలికావడం హృదయవిదారకం

– చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో కొవ్వొత్తులతో నివాళి




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గాం వద్ద ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు శనివారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నందు కొవ్వొత్తులతో నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కశ్మీర్ పర్యాటక కేంద్రం పహ్లగం పర్యాటకులపై జరిగినఉగ్రవాద దాడి అమానుషమని వ్యవస్థాపకులు ఎంపీ ఆనందన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఉగ్రదాడులు ప్రపంచశాంతికి విఘాతం కలిగిస్తాయన్నారు.ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్న ఉగ్రవా దాన్ని అంతం చేయాలని,లేదంటే మానవాళి మనుగడకు ముప్పు ఏర్పడే ప్రమాదంఉందనిఆందోళన వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా చైతన్య స్వచ్ఛందసేవాసంస్థ చిన్నారులుఆనంద వృద్ధాశ్రమ వృద్ధులతో కొవ్వొత్తులతో నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చైతన్య స్వచ్ఛంద సేవాసంస్థఅధ్యక్షులుఎం.పి.ఆనందన్ జనరల్ సెక్రటరి అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జీవిఎస్ బాబు,జనరల్ సెక్రటరీ ఏ.కవితరాణి పాల్గొన్నారు

# మాజీ సైనికులు భార్యలకు డీఎస్సీలో రిజర్వేషన్ అమలు చేయాలి

– మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మాజీ సైనికులు భార్యలకు టీచర్ పోస్టుల భర్తీ లో రెండు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని మాజీ సైనికులు సంఘం మదనపల్లి డివిజన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జీవో ఎమ్మెస్ నెంబర్ 929, మే 29 1971 నుండి 1 జూన్ 2000 సంవత్సరము వరకు సైనికులు భార్యలకు,మాజీ సైనికులు,మాజీ సైనికులు భార్యలకు డైరెక్ట్ రిక్రూమెంట్ ద్వారా ఉపాధ్యాయ నియమకాలు జరిగాయన్నారు. తర్వాత పై జిఓను రద్దు చేస్తూ 2002 సంవత్సరంలో జరిగిన ఉపాధ్యాయ నియమకాల్లో రాష్ట్ర ప్రభుత్వం మాజీ సైనికులు మొదటిసారి 2 శాతం రిజర్వేషన్ అమలు చేశారు.అయితే ఆ 2 శాతం రిజర్వేషన్లలో సైనికుల భార్యలకు,మాజీ సైనికులు,మాజీ సైనికులు భార్యలకు రిజర్వేషన్లు స్పష్టత లేదన్నారు.ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 16,347 పోస్టులకు 2 శాతం అంటే 320 పోస్టులు వెబ్ సైట్లో ఆప్షన్ ఇవ్వలేదని,320 పోస్టులో మాజీ సైనికులు భార్యలకు సగం 160 పోస్టులు,అలాగే మాజీ సైనికులకు 160 పోస్టులు స్పష్టంగా వెబ్ సైట్లో పొందుపరచాలని,ఈ 320 పోస్టుల్లో తగినంత మంది మాజీ సైనికులు మరియు వారి భార్యలు లేనప్పుడు మిగిలిన పోస్టులు ఖాళీగా ఉంచాలని,ఇతరులకు కేటాయించరాదని స్పష్టం చేశారు.మాజీ సైనికులు కార్పొరేషన్ చేశారు కానీ కార్పొరేషన్ వల్ల మాజీ సైనికులకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని మాజీ సైనికుల మదనపల్లి డివిజన్ అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసులు నాయుడు,హవల్దార్ ఎం.వెంకటరమణారెడ్డి వెల్లడిం చారు.

# శ్రీ పాలేటి గంగమ్మ అనుగ్రహంతో ప్రజలు సంతోషంగా జీవించాలి

– పసుపులేటి చలపతి,శ్రీరామ్ చినబాబు ఆకాంక్ష





**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** చిప్పిలి గ్రామదేవత శ్రీ పాలేటి గంగమ్మ కృపాకటాక్షాలు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి,తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబులు పేర్కొన్నారు.శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు,సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వారు అమ్మవారి అభిషేకంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల శ్రీ పాలేటి గంగమ్మ విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగిందన్నారు.గర్భగుడి నిర్మాణం అద్భుతంగా ఉందని కితాబునిచ్చారు.ప్రాణ ప్రతిష్టానంతరం ప్రతిరోజు అమ్మవారిని విశేషంగా అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నాం న్నారు. పాలేటి గంగమ్మ భక్తుల కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా ప్రసిద్ధిగాంచిందన్నారు.ఆలయ గర్భగుడి నిర్మాణంలో ఆలయ కమిటీ సభ్యులు పాత్ర,దాతల సహకారం ఎంతో ఉందన్నారు.ఆ అమ్మవారి కృపాకటాక్షలతో భక్తులు,ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ సొసైటీ వ్యవస్థాపకుడు రేగడి ప్రసాద్ కుమార్,బీజేపీ నాయకులు బండి ఆనంద్,వాల్మీకి సంఘం ఏపీ అధ్యక్షులు పులి శ్రీనివాసులు,ఆలయ కమిటీ ఛైర్మన్ విశ్వనాథ్ రెడ్డి,సభ్యులు పసుపులేటి వరప్రసాద్,జయరామి రెడ్డి,కృష్ణారెడ్డి,బయ్యారెడ్డి,బండి అమర,రవి,శ్రీనివాసులుసద్దల జయసింహ,ఓబుల్ రెడ్డి,శివారెడ్డి,బిజెపి యువ నాయకులు శ్రీకాంత్,చిప్పిలి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాచుపల్లిలో నాకాబంది

అనుమానిత వ్యక్తులపై సమాచారం తెలపండి – మండల ఎస్సై మహమ్మద్ రఫీ



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** మాచుపల్లి గ్రామంలో శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని మాచుపల్లి , శాంతినగర్, ఉక్కాయ పల్లి,తురకపల్లి గ్రామాలలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో శనివారం,కాటన్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ చోరీల నియంత్రణ కొరకు గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు ఎవరైనకనబడితే సమాచారం తెలపాలని గ్రామస్తులకు చోరీల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు పుర వీధిలో తనిఖీలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సై మహమ్మద్ రఫీ ఒంటిమిట్ట మండల ఎస్సై శివప్రసాద్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

కడప డిఎస్పి వెంకటేశ్వర్లు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి హెచ్పీసీఎల్ పెట్రోలియం, భాకరాపేట రైల్వే స్టేషన్ ప్రాంతాలను కడప డిఎస్పి వెంకటేశ్వర్లు పరిశీలించారు ఈ సందర్భంగా కడప డిఎస్పి వెంకటేశ్వర్లు శనివారం మాట్లాడుతూ జమ్మూ , కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదులు దాడులు నేపథ్యంలో కడప ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో సిద్ధవటం మండలం లోకేంద్ర ప్రభుత్వ పరిధిలోని హిందుస్థాన్ పెట్రోలియం ఆయిల్ కంపెనీ భాకరాపేట రైల్వే స్టేషన్ ప్రాంతాలలో పరిశీలించి ఉగ్రవాదుల దాడులు నేపథ్యంలో సీసీ కెమెరాలు భద్రతా సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందినిఆదేశించామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనపడితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు, మండల ఎస్సై మహమ్మద్ రఫీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# బొలెరో ను ఢీకొన్న ఏపీఎస్ఆర్టీసీ బస్సు

ఒకరు  మృతి పలువురికి గాయాలు

**రామాపురం మేజర్ న్యూస్:** కర్నూలు చిత్తూరు40వ జాతీయ రహదారి మండల పరిధిలోని బండపల్లి టోల్ ప్లాజా సమీపంలో శనివారం రాయచోటి డిపోకు చెందిన వంగిమళ్ళ సర్వీస్ ఏపీఎస్ఆర్టీసీ బస్సు నిలబడి ఉన్న బొలోరోను ఢీకొనడంతో బస్సులుప్రయాణిస్తున్న పలువురు గాయాలఐ పొలిమేరపల్లి కు చెందిన మాదిరెడ్డి రామాంజనేయరెడ్డి(80) చికిత్స పొందుతూ మృతి చెందాడు డ్రైవర్ ప్రసాద్ రెడ్డి కండక్టర్ నర్సింహులుఆస్మా రెడ్డి రాణి విజయకుమార్ రెడ్డి మణిత్వా మహేష్ రాణమ్మ ఉప్పరపల్లి కు చెందిన  చౌడయ్య సుమిత్ర జమున గాయాల పాలయ్యారు గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ తరలించారు కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో కడప రిమ్స్‌కు తరలించారు ఈ మేర కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# వినూత్న ప్రాజెక్టును రూపొందించిన మిట్స్ విద్యార్థులు

– అభినందించిన కళాశాల కరస్పాండెంట్ ఎస్.విజయ భాస్కర్ చౌదరి



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్దగల సమీపంలోని మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలోని ఫైనల్ ఇయర్ విద్యార్థులు జి.మానస,బి.ఎల్.ఎన్ పణీంద్ర కుమార్,ఎం.జస్వంత్,ఎం.ప్రసన్న కుమార్,ఎ. ముజాసర్ ఖాన్ ఆబ్జెక్ట్ డిటెక్షన్ మరియు ట్రాకింగ్ రోబోట్ యూజింగ్ ఏఐ అండ్ ఐఓటీ అను వినూత్న ప్రాజెక్ట్‌ను తయారు చేశారు.ఈ ప్రాజెక్ట్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ)లను కలిపి రియల్ టైమ్‌లో వస్తువులను గుర్తించి ట్రాక్ చేయగల స్మార్ట్ రోబోట్‌ను విద్యార్థులు తయారు చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ అధిక ఖచ్చితత్వం తో నిర్దిష్ట లక్ష్యాల ను స్వయం ప్రతిపత్తిగా గుర్తించి అనుసరించగల రోబోట్‌ను అభివృద్ధి చేసినట్లు ఆయన అన్నారు. హస్కీలెన్స్ ఏఐ విజన్ సెన్సార్, ఆర్డునో మైక్రో కంట్రోలర్‌ఎల్ 293డి మోటార్ డ్రైవర్ మాడ్యూల్‌ను ఉపయోగించి వాస్తవ-ప్రపంచ అనువర్తనాలను దృష్టిలో ఉంచు కుని రూపొందించబడిన ఈ రోబోను నిఘా,స్మార్ట్ ఆటోమేషన్ ప్రమాదకర వాతావరణాలలో వివిధ రంగాలలోసహాయంకొరకు ఉపయోగి స్తారన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను విద్యార్థుల బలమైన సాంకేతిక నైపుణ్యం,ఆవిష్కరణఅధునాతనఏఐ అల్గారిథమ్ లను ఐఓటీ టెక్నాలజీలతో అనుసంధా నించే సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుందన్నారు.ఈ ప్రాజెక్ట్ గైడుగా డాక్టర్ కె.హేమలత ఆధ్వర్యంలో మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.చొక్కనాథన్ సమక్షంలో తయారు చేసినట్లుప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల,ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,అధ్యాపకులు సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

# పోలోపల్లి ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి ఫలితాలు పై సర్వత్రా హర్షం



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల వ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీరు అద్భుతమైన స్థాయిలో ఉందని చెప్పడానికి చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫలితాలు పోలోపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఫలితాలు ఉదాహరణగా చెప్పవచ్చు పాఠశాల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలోపాఠశాల ఉపాధ్యాయుల నిరంతర పర్యవేక్షణలో ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులపై వారు నిర్వహించిన స్టడీ అవర్స్ ప్రభుత్వం నుండి వచ్చిన యాక్షన్ ప్లాన్ను కచ్చితంగా అమలుపరిచి అద్భుతమైన ఫలితాలు సాధించాయి ముఖ్యంగా ఆ పాఠశాలలో విద్యార్థులు పదో తరగతిలో 500 మార్కులు పైగా విద్యార్థులు సాధించి పోలోపల్లి ప్రతిష్టను ఇనుమడింప చేశారు జి సుకన్య 553 మార్కులు ఎం చేతన్ 549 కే శ్రీ కావ్య 532 ఉప్పలపాటి జాహ్నవి 5%శీ%6 మార్కులతో ప్రభుత్వపాఠశాలలో కూడా విద్యాబోధన అద్భుతమైన స్థాయిలో జరుగుతుంది అనడానికి ప్రభుత్వ పాఠశాలలో వచ్చిన ఫలితాలు నిదర్శనమని చెప్పవచ్చు గ్రామీణ ప్రాంతంలో వెలసిన ఈ పాఠశాలలో సమిష్టి కృషి వారి విజయానికి దోహదపడిందని పోలోపల్లి పాఠశాల ప్రతిష్ట పెరిగిందని పిల్లలు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడానికి సమకుత చూపుతున్నారని తెలుస్తున్నది ప్రభుత్వ పాఠశాలలో కచ్చితంగా క్వాలిఫై టీచర్లు ఉంటారని వారు కష్టపడితే అద్భుతమైన ఫలితాలు సాధిస్తారని అందులో సందేహమే లేదు అని అందుకు నిదర్శనం చిట్వేలి మండలంలో ప్రభుత్వ పాఠశాలలో వచ్చిన ఫలితాలే కారణమని అందుకు మండల విద్యాశాఖ అధికారులు కూడా నిరంతరం పాఠశాల పర్యవేక్షణ చేస్తూ ఉన్నారని మండల విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు ఈశ్వరయ్య లకు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు ఎక్కడ ఏ సమస్య ఉంది అని చెప్పిన తక్షణమే సమస్యను పరిష్కరించడానికి విద్యాశాఖ అధికారులు ముందంజలో ఉంటారని మండల వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి ఈ కార్యక్రమంలో పోలోపల్లిపాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు ఉపాధ్యాయులు సూర్యనారాయణ హరినాథ్ శివరామ ప్రసాద్ వై వెంకటరమణ బి వెంకటరమణ పవన్ కుమారి అమర్నాథ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారుసబ్జెక్టుల వారిగా అత్యధిక మార్కులు ఆ పాఠశాలలో తెలుగు 99 హిందీ 98 ఇంగ్లీష్ 93 గణితం 92 సైన్స్ 96 సోషల్ వంద మార్కులు సాధించడంతో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి

## ఘనంగా ప్రారంభమైన శ్రీ కాలగంగమ్మ తిరుణాల



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన శ్రీ బందారుపల్లి కాల గంగమ్మ అమ్మవారి వార్షిక తిరుణాల శనివారం ఘనంగా ప్రారంభమైంది రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం అమ్మవారికి ఆలయపూజారినాగరాజుఅభిషేక పూజలు చేశారు. అమ్మవారిని పుష్పమాలికలతో అత్యంత సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదం స్వీకరించారు కార్యక్రమంలో భక్తులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వీఆర్‌ఏపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలంఓబులవారిపల్లి గాదెల వీఆర్‌ఏ గ్రామ సేవకుడు విధి నిర్వహణలో ఉండగా రీ సర్వే నోటీసులు ఇచ్చి మధ్యాహ్నం ఇంటి వద్ద భోజనం చేసి వీధిలో బయలుదేరుతుండగా అదే గ్రామంలో నివాసి మనీ కర్రతో తల మీద దాడి చేసి చంపుపోయారు కొందరు అడ్డు తీయగా తప్పించుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు రైల్వే కోడూరు హాస్పిటల్లో చేర్పించగా అక్కడ ఎక్స్రే మిషన్ లేదని తిరుపతి రొయ్యకు రెఫర్ చేశారు ఈ సందర్భంగా హాస్పిటల్లో బాధితున్ని పరామర్శించారు వారిలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ వీఆర్‌ఏ సంఘం రాజంపేట డివిజన్ అధ్యక్షులు కొరముట్ల సుధాకర్ ఓబులవారిపల్లె వీఆర్‌ఏ అధ్యక్షులు మోడీ ప్రసాద్ కోడూరు వీఆర్‌ఏ కార్యదర్శి కలిసెట్టి లక్ష్మీకర్ సిఐటియు మండల సహాయ కార్యదర్శి నగరపాటి ఆనందో చిట్వేలు మండలం వీఆర్‌ఏ సంఘం అధ్యక్షులు బి సుబ్బరాయుడు కోడూరు వీఆర్‌ఏ సంఘ నాయకులు బాలాజీ ఓబులవారిపల్లి పకృతి వ్యవసాయ సంఘ నాయకులు బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# కలియుగ దైవం వేంకటేశ్వర స్వామికి పూజలు



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతి ఆరోగ్య పురం ఎన్ జే ఆర్ కాలనీ లో వెలసిన వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేంకటేశ్వర స్వామికి ఆలయ పూజారి అమ్రునాయక్ అభిషేక పూజలు చేశారు. శనివారం ఉదయం ఆలయాన్ని శుద్ధి చేసి పంచామృతాలతో స్వామి వారి మూల విరాట్ కు అభిషేకం చేశారు.అనంతరం తులసి, పూల మాలలతో స్వామివారిని అలంకరించి పూజలు చేసి నైవేద్యం సమర్పించి హారతి ఇచ్చారు. మొక్కుబడిలో భాగంగా పలువురు తలనీలాలు సమర్పించుకున్నారు ఆలయానికి వచ్చిన భక్తులకు గోత్ర నామాలతో అర్చనలు చేయించారు.స్వామి వారి దర్శనం అనంతరం భక్తులకు పూజారి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయం ఎదురుగా వున్నగరుత్మంతునికి,ఆలయప్రాంగణంలో ఉన్న ఆంజనేయ స్వామి కి పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు

## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664